


# నవభూమి

## జిల్లా అనుబంధం

23 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# పోరాడితే విజయం తథ్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది
- ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 22:** ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడా ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కే.డి.టి.ఏ.) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను శనివారం జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం చుట్టూ తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల





ఉన్న మక్కువను ప్రదర్శించి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు ఖమ్మం వేదికైందని అన్నారు. మంచి కోర్టు, అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని కలెక్టర్ ప్రశంసించారు. రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తి చాటుకునే లాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టెన్నీస్ తనకు చాలా ఇష్టమైన క్రీడ అని అన్నారు. ఖమ్మంలో టెన్నిస్ కోర్టు నిర్వహణ చాలా బాగుందని, ఇక్కడ పిల్లలకు టెన్నిస్ లో మంచి శిక్షణ అందిస్తున్న కోచ్ లు ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. టెన్నిస్ క్రీడ ద్వారా మంచి ఫిజికల్ ఫిట్ నెస్, మెంటల్ స్టేబిలిటీ లభిస్తాయని అన్నారు. టెన్నిస్ క్రీడలో ఎటువంటి పరిస్థితుల్లో నుంచైనా విజయం సాధించవచ్చని, 5 సెట్లలో రెండు సెట్లు కోల్పోయి మూడవ సెట్ లో చివరి పాయింట్ దగ్గర నుంచి పోరాడీ విజయం సాధించిన మ్యాచ్ లు అనేకం ఉన్నాయని, ఫెదరర్, నాథల్, జకోవిచ్ లాంటి క్రీడాకారులు అనేక సార్లు ఓడిపోయే పరిస్థితుల నుంచి విజయం సాధించారని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో కూడా ఎటువంటి పరిస్థితులు వచ్చిన నిబద్ధతతో, నిజాయితీగా ఉంటూ ఓటమి ఒప్పుకోకుండా చివరి వరకు పట్టు వదలకుండా మన పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామని, ఆ స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడ అందిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. టెన్నిస్ క్రీడ ఆడుతున్న సమయంలోనే పోటీ ఉంటుందని, గేమ్ ముగిసిన తర్వాత గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరు పాటించాలని కలెక్టర్ సూచించారు. డబుల్స్ గేమ్ ద్వారా ఇద్దరు క్రీడాకారుల మధ్య సమన్వయం ఎలా ఉండాలో మనకు తెలుస్తుందని అన్నారు. భారతదేశం నుంచి మరో లియాండర్ పేస్, సానియా మీర్జా లాంటి టెన్నిస్ క్రీడాకారులు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆర్థికంగా సూపర్ పవర్ అవడంతో పాటు క్రీడలలో కూడా భారతదేశం మరింత రాణించాలని అన్నారు. జీవితంలో విద్యార్థులు క్రీడలు, చదువు, కుటుంబం, ఫ్రెండ్స్ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. మొదటి జాతీయ మ్యాచ్ ను కర్ణాటకకు



చెందిన ఆర్యన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఏసీపీ కుమారస్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు









**మణుగూరు ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం చిక్కుడు గుంట గ్రామంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు భాగంగా మైసా కొండయ్య భవనం నందు అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఎఐటియుసి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించేది ఎర్రజెండా పార్టీ అనని, ఆనాడు స్వాతంత్రం రాకముందు నుండే కమ్యూనిస్టు పార్టీ అంటరానితరం నిర్మూలించాలని సమానత్వం రావాలని భూసంస్కరణలు కొనసాగించాలని దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో అనేక పోరాటాలు కొనసాగించిన పార్టీ సిపిఐ వేలాది ఎకరాలను పేద ప్రజలకు అంచన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించి తెలంగాణ ప్రజలకు విముక్తి కావించింది కమ్యూనిస్టు పార్టీ అనని వారన్నారు. పేద ప్రజల సమస్యల పైన రైతాంగ సమస్యల పైన కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించే పార్టీ ఎర్రజెండాలని మిగిలిన ఏ పార్టీ వారి హక్కుల కోసం పోరాటం కొనసాగించినట్టు చరిత్రలో లేదన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం నిరంతరం పరితపించే పార్టీ ఎర్రజెండా అని దాని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని వారు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య ,సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష మాట్లాడుతూ ఆనాడు ఈ ప్రాంతంలో పేద ప్రజల మీద భూస్వాముల పెత్తనం ఎక్కువగా ఉండేదని పేద ప్రజలను హింసించి ఇబ్బందుల గురి చేసే వారిని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వారిని ఎదిరించి అనేక పోరాటాలు కొనసాగించారని, మైస కొండయ్య లాంటివారు ఈ ప్రాంత ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారు గుర్తు చేశారు. ఈ దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీ ఎర్రజెండా సిపిఐ అని వారన్నారు. నిరంతరం పేద ప్రజల్లో మమేకమై ఉంటూ వారి హక్కుల కోసం రైతాంగ పోరాటం కోసం ప్రాథమిక హక్కుల కోసం కర్షకుల కోసం విద్యార్థుల, కోసం యువకుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ నేడు నిరంతరం సిపిఐ పనిచేస్తుందని ఎందరో త్యాగమూర్తులు పార్టీలో అమరులయ్యారని వారికి గుర్తుగా ఈనాడు బి టి పి ఎస్ దగ్గర ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక స్తూపం ఇక్కడ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా నిలుస్తుందని, వారు త్యాగాలు మరువలేనివి అని వారు అన్నారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాయకులు ముందుకు పోవాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ బీటీపీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళీ,రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి,పాల్వంచ పట్టణ కార్యదర్శి సాయిబాబా,మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, తలదాత ముక్కు నర్సారెడ్డి, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, సర్వర్, సొందే కుటుంబరావు,గడ్డం మనోహరచారి,పద్మనాభ రాజు,సభ మేడ సత్యం,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు,కార్యదర్శి రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క, దుబ్బాక నిర్మల, సుజాత, తోట రమేష్, పులిగల రమేష్, చిక్కుడు గుంట శాఖ కార్యదర్శి బట్ట రామారావు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు

## తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



**గుండాల ఫిబ్రవరి 22 నవభూమి:** గుండాల మండలంలోని కాచినపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ప్రజలు తాగునీరు కోసం తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు, చేతిపంపు గత సంవత్సరం, కాలం నుండి పనిచేయడం లేదుఅని, మిషన్ భగీరథ, పైప్ లైన్ సంవత్సరం కాలం నుండి రిపేరు లో ఉందని వాటర్ రావడం లేదుఅని చూడడానికి పనిముట్లు కనబడుతున్నాయి కాని వాడుకోవడానికి పనికి రావడం లేదని తాగడానికి గుడికి నీళ్లు లేక ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఇకనైనా స్పందించి మా గ్రామానికి మిషిని భగీరథ వాటర్ సేతు పంపును మండల ఉన్నంత అధికారులు స్పందించి రిపేరు చేయించాలనే మా గ్రామ లో తాగునీరు అందించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోర్ర ఎంకన్న, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు యనగంటి గణేష్ బాబు, యగంటి భూషణం, యనగంటి సమ్మయ్య, యనగంటి రామ్మూర్తి, యన్నగంటి అబ్బురం, యనగంటి ప్రభుదాస్, మెంతిన కృష్ణారావు, యనగంటి సంపత్, యనగంటి శ్యామ్, యనగంటి మంజుల, యనగంటి సుగుణమ్మ, యనగంటి సారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వనమా





**పాల్వంచ ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి::**హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లను మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు, అయన తనయులు వనమా రాఘవేంద్ర రావు, వనమా రామకృష్ణ లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కొత్తగూడెం నియోజక వర్గ రాజకీయాల పై చర్చించినట్లు రాఘవ తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పథకాలను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనుల వ్యత్యాసాన్ని ప్రజల్లోకి తీసుకొని పోవాలాన్నారు. అదే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, వాటి అమలును ప్రజలకు అర్ధమయ్యేలా చూడాలని తెలిపి నట్టు రాఘవ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా వెంట బిఆర్ఎస్వి కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల మధు చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు

- రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ
- లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 22:** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను శనివారం అయన తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు 6 రూపాయలు చెల్లించాలి

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు
- సకాలంలో టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి





**పాల్వంచ ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణ కాంట్రాక్టర్లును ఆహ్వానించి, టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధి లోని మాల్లారం ఎస్టి గుంపు, ఉలవనూరు లక్ష్మీదేవిపల్లి ఆడ్డా రోడ్డు సిపిఐ గ్రామ శాఖ మహాసభలు వజ్జా వాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు గిరిజన పేద గిరిజనేతర్లు, వ్యవసాయ సీజన్ తర్వాత రెండవ పంటగా భావిస్తున్న తునికి ఆకు సేకరణ 50 ఆకుల కట్టకి ఆరు రూపాయలు చెల్లించాలని, గతంలో పెండింగ్లో ఉన్న బోనస్ పైసలు ఆకు సేకరణ కన్నా ముందే వారికి చెల్లించాలని, 14 జిల్లాల్లో లక్షలాది మంది జీవనోపాధి తునికాకు సేకరణ అని వారికి పని సమయంలో ప్రమాదం జరిగితే 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, నిట్ట అమృతరావ్, వజ్జా వాసు, మహమ్మద్ పాషా, మహంకాళి తిరుపతిరావు, గుగులోత్ బద్య నాయక్, మహిళా సమాఖ్య నాయకురాలు కోరెం స్వర్ణలత, వాసం చుక్కమ్మ, సారమ్మా తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నిక చేసారు. లక్ష్మీదేవి పల్లి శాఖ కార్యదర్శిగా వాసం కన్నయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి పాషా, మల్లారం శాఖ కార్యదర్శిగా మాడే గణేష్, సహాయ కార్యదర్శిగా మాడే దూలయం, మరొక 21 మంది నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
# భాస్కర విద్యార్థులకు అవగాహన



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 23:** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఐసిడిఎస్ వారు మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థులకు సమాజంలో జరిగే సమస్యలను విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కొనే విధంగా అవగాహన కార్యక్రమం కల్పించారు.ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో చిన్నారులతో ముచ్చట్లు అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మీనవోలు శ్రీ భాస్కరా మెమోరియల్ స్కూలు నందు నిర్వహించారు.చిన్నారులకు సంబంధించినటు వంటి బాల్య వివాహాలు,పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు,మంచి స్పర్శ,చెడు స్పర్శ ,ఇంటర్నెట్ దుర్వినియోగం, మాదకద్రవ్యాల పట్ల జాగ్రత్త మరియు పిల్లల అక్రమ రవాణా మొదలైన విషయాల పట్ల జిల్లా శిశు సంక్షేమ శాఖలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఇన్చార్జి పి స్రవంతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ బిఎస్ మధులత విద్యార్థు లకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలుసమస్యలను ధైర్యంగా ఎదుర్కోనేట్లుగా,ఎప్పటి కప్పుడు మంచి చెడులు చెబుతూ ప్రోత్సహించాలని కరెస్పాండెంట్ సూర్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్లపెనుమర్తి సూర్యనారాయణ,డైరెక్టర్ వెంకటేశ్వర రావు,ప్రిన్సిపాల్ వై శ్రీదేవి,ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

## ప్రతి మండలంలో 2 పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

### గ్రంథాలయ సంస్థ కార్యకలాపాలపై సమీక్ష చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 22:** ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి, రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు. గ్రంథాలయాల మరమ్మత్తులు, అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాలన్నారు. గ్రంథాలయం ద్వారా గత సంవత్సర నిధుల కేటాయింపు, ఖర్చు, రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రంగా అన్ని వివరాలతో రూపొందించి, సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటుచేసి, సభ్యుల తీర్మానం పిదప ఆమోదానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గార్ల - డోర్నకల్ రైల్వే గేటు మూసివేత




**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 22:** గార్ల – డోర్నకల్ మార్గ మధ్యలోని రైల్వే లేవల్ క్రాసింగ్ ( రైల్వే గేటు) ను ఆరు నెలల పాటు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శనివారం తెలిపారు. రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వ పనుల నిమిత్తం ఎల్ సి 90 గేటు ను నేటి నుంచి ఆరు మాసాల వరకు పూర్తిగా మూసివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రయాణికులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించాలని కోరారు.

## మార్గదర్శిని హైస్కూల్‌లో ఘనంగా

# ప్రపంచ స్కౌట్స్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం

**ఇల్లెందు ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** స్కౌట్స్, గైడ్స్ ఉద్యమ స్థాపకుడు రాబర్ట్ బాడెన్ పౌల్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక మార్గదర్శిని హైస్కూల్ నందు ప్రపంచ స్కౌట్స్ మరియు గైడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను ప్రారంభించామని ప్రిన్సిపాల్ ఏవీఎస్ రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్కౌట్లు మరియు గైడ్స్ తమ ఉమ్మడి నమ్మకాలను నిలుపుకోవడానికి మరియు వారి విజయాలను ప్రతిబింబించటానికి వారి లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి ఈ దినోత్సవాన్ని ఒక వేదికగా చేసుకుంటారని రాధాకృష్ణ తెలియజేశారు. దీనిలో భాగంగా ఈరోజును ప్రపంచ ఆలోచన దినోత్సవంగా గుర్తించడం జరిగింది. ఈ దినోత్సవం మానవుల మధ్య ఐకమత్యం, సంఘీభావం, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి గుర్తుచేస్తుంది. దీనిలో భాగంగానే మార్గదర్శిని హైస్కూల్ స్కౌట్స్ మరియు గైడ్స్ తమ పాఠశాల నుండి ప్లకార్డులు, మరియు నినాదాలతో స్థానిక జగదాంబ సెంటర్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నము ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ వితరణ గావించారు. పాఠశాల డైరెక్టర్స్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఏవీఎస్ రాధాకృష్ణలు స్కౌట్స్ మరియు గైడ్స్ యొక్క కృషిని, కార్యనిర్వాహణ ను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాఠశాల స్కౌట్స్ మాస్టర్ ఎస్. ఆర్. అజిత్ కుమార్, గైడ్స్ కెప్టెన్ జ్యోతి, మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.










# తెలుగుదేశం పార్టీ అంటే కేసీఆర్‌కు భయం ఎందుకు?

■ టీడీపీ ఇల్లందు నియోజకవర్గ నేత ముద్రగడ వంశీ




**ఇల్లెందు ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడాన్ని అలాగే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వలేదని అహంకారపూరితమైన వ్యాఖ్యలను కూడా టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తీవ్రంగా ఖండించారు. శనివారం ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ ఆఫీస్ లో మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అంటే కెసిఆర్ కు ఎందుకింతభయం...? ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితోవ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఎర్పాటుకు తెలుగుదేశం వైకరి తెలుపాలంటే, తెలంగాణ కు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా? రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన మహ నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా? కెసీఆర్ తాను టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగొచ్చు, తెలంగాణ గడ్డ పై పుట్టిన తెలుగుదేశం ను చంద్రబాబు నాయుడు ని విమర్శించడం మానుకోవాలిని హెచ్చరించారు, 2009 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు దయతోటే కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఆనాడు తెలుగుదేశం పార్టీ పొత్తు లేకుండా వాళ్ళు గెలిచేవారా అని వారిని ప్రశ్నించారు..? ఆనాడు చంద్రబాబునాయుడు తెలంగాణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన దూర దృష్టిని ప్రజలకు వివరిస్తూ మీరు ఓట్లు అడగలేదా అని గుర్తు చేశారు. మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందాలని చూస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు..

## సమాజ సేవలో కాళోజి వాకర్స్ మరో ముందడుగు

# సబ్ జైల్ గ్రంథాలయానికి పుస్తకాలు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 22, నవభూమి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సబ్ జైల్ గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జైలర్ మల్లెల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పుస్తక పఠనం ద్వారా ప్రతి వ్యక్తిలో మార్పు కలగడమే కాకుండా, మంచి ఆలోచనలను ఏర్పరచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పుస్తకాలకు ఆర్థిక సహకారం అందించిన గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, ప్రముఖ సామాజిక కార్యకర్త,

## విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 22:** పాఠశాల పరిశుభ్రత పాటించడం తో పాటు విద్యాలో విద్యార్థులు ఉన్నతులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతర కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలం పరిధిలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, మండల కేంద్రమైన గార్ల లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు నేటి నుంచి ప్రయత్నాలు జరపాలని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలని సూచించారు. దాతల సహకారంతో పాఠశాలల్లో టివి లను ఏర్పాటు చేసి మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా భోధన చేయాలని రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు

### అడిషనల్ పీడీ శ్రీనివాసరావు



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 22 :** ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అడిషనల్ పిడి శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి ఏప్రిల్ 2024 వరకు రూ 3.61 కోట్ల రూపాయల పనులకు సంబంధించి ఆడిట్ నిర్వహించారు. ఈ పనుల్లో రికార్డులు లేకపోవడం, కూలీల సంతకాల దిద్దుళ్లు, కొలతల్లో తేడా, నర్సరీల రికార్డులు లేకపోవడం, నేమ్ బోర్డులు పెట్టకపోవడం, ఇంకుడు గుంటల నిర్మాణ పనులు సరిగా నిర్వహించలేదని రూ 73 వేలు పెనాల్టీ రికవరీ విధించారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. మరో నెల రోజుల్లో జిల్లాలో 7 లక్షల 25 వేల మంది కూలీలు అవసరమని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి 12 వందల మంది కూలీలకు తగ్గకుండా ఉండే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న ఏపీఓలకు షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి సక్రియ , సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి వెంకన్న, ఏ పీ డి వెంకటపతి రాజు, ఎంపీడీవో సకినాల రమేష్, ఏపీవో సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్లలో ఘనంగా కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి

**వీపనగండ్ల ఫిబ్రవరి 23 నవభూమి-** సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి సభను వీపనగండ్ల బస్టాండ్ దగ్గర పార్టీ శాఖ కార్యదర్శి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా కామ్రేడ్ నరసింహ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి పూలమాల వేసే నివాళులర్పించారు

# నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్లీ పట్టం

- మరోసారి నియోజకవర్గ బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలుగా బర్ల నాగమణి నియామకం



**బూర్గంపాడు ఫిబ్రవరి 22 నవభూమి:** కాంగ్రెస్ అధిష్టానం మరోసారి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణిని నియమించినట్లుగా ఆ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకలంబగారు ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు గారు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు గారి చేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పనిచేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరోసారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అలకలాంబ గారు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పట్ల ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు. తన వెన్నంటే ఉంటూ నియోజకవర్గం లో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపడుతాం

- నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నేర సమీక్షలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు :ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవనన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్ట వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట ఫిబ్రవరి 22 నవభూమి:** దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామం లో పొట్టా ప్రసాద్ - సావిత్రి దంపతుల కూతురు పొట్టా దివ్య. వివాహ వేడుకలకు హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం మరియు మాజీ రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు. ఈ కార్యక్రమం లో సోయం ఎర్రయ్య,సోయం సత్యనారాయణ,వగ్గేల చంద్రశేఖర్,బుద్దుల కృష్ణ,సోయా నరసింహ రావు. బిఆర్ఎస్ యువజన నాయకులు లాలూ, కుంజా భరత్ కుమార్, సోయం తిరుపతిరావు, పొట్టా మహేష్, మరియు అశ్వారావుపేట నియోజకవర్గ నాయకుడు వాడే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# అసలే ధర అంతంత మాత్రం... ఆ పై అకాల వర్షం

- వరుస కష్టాలతో వెన్ను విరిగి కుదేలైన మిర్చి రైతు
- ధర సగానికి సగం పడిపోవడంతో తీవ్రంగా నష్ట పోయిన ఏసి మిర్చి వ్యాపారులు







**జూలురుపాడు, ఫిబ్రవరి 22 (నవభూమి ప్రతినిధి)-** గత రెండు సంవత్సరాలుగా రైతును భారీ నష్టాలు చుట్టుముట్టి మిర్చి ఘాటు కు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. ఒక సంవత్సరం అధిక దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర లేక నష్టపోయాడు. గత సంవత్సరం మంచి రేటు వున్నప్పటికీ చీడ పీడలు నల్లి తామర,విల్టు తెగుళ్ల తో దిగుబడిలేక గిడస బారి పోయాడు.రెండు సంవత్సరాలుగా దెబ్బ మీద దెబ్బ సమ్మెట పోటు లా పడి కుదేలయ్యాడు. పోగొట్టుకున్న చోటే వెదకాలనే పెద్దల మాట స్ఫూర్తి తో భవిష్యత్ పై ఆశతో భారీ ఎత్తున మిర్చి సాగు మొదలు పెట్టిన రైతు ఆశలన్నీ అడియాశలయ్యాయి. రక రకాల తెగుళ్ల బారిన పడుట వలన విత్తనాలు,ఎరువులు పురుగు మందులు కోత కూలీల తో పెట్టుబడి తడిసి మోపెడైంది. సరియైన దిగుబడిలేదు. తగిన గిట్టుబాటు ధర లేక మిర్చి కారం ఘాటుకు కన్నీళ్లు పెడుతున్న రైతుకు శాపంలా అకాల వర్షాలు తోడవడంతో మిన్నువిరిగి వెన్నుమీద పడి కుదేలయ్యాడు.మండలంలో శనివారం కురిసిన అకాల వర్షం తో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పంటను కాపాడు కోవటానికి ఉరుకులు పరుగులు పెట్టి పట్టాలు కప్పడానికి తీవ్రంగా శ్రమించారు.పట్టాలు, టార్ఫలిన్ లు కొనుగోలు కోసం హడావిడి పడ్డారు.నష్టపోయిన మిర్చి రైతు ను ప్రభుత్వం ఆదుకొని రైతు కు భరోసా కల్పించాలని రైతులు కోరుతున్నారు.

**వ్యాపారులకు ఏ సి మిర్చీ ఘాటు**

గత సంవత్సరం మిర్చి వ్యాపారులు రైతుల నుంచి క్వింటా ఇరవై వేల రూపాయలు పైచిలుకు రేటుకు పంట కొనుగోలు చేసి మంచి ధర పలికినప్పుడు లాభాలకు అమ్ముకోవచ్చని ఏ సి లలో వుంచారు. సంవత్సరం తర్వాత రేటు సగానికి సగం పడిపోవడంతో పాటు ఏ సి చార్జీలు అదనంగా పెరిగి వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారు. బంగారం పై పెట్టుబడి పెట్టిన వ్యాపారులు రాకెట్ లా దూసుకు పోతే ఎర్ర బంగారం పై పెట్టుబడి పెట్టిన వ్యాపారులు మాత్రం మిర్చి ఘాటు కు ఉక్కిరి బిక్కిరయ్యారు. అంతా కాల మహిమ

# బెస్ట్ స్కూల్‌గా ఎంపీపీఎస్ ఉయ్యాల బాడవ





**కొత్తగూడెం ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవి పల్లి మండలం, చాతకుండా కాంప్లెక్స్ లెవెల్ లో ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతి పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాల రికార్డ్స్ పాఠశాల పరిసరాలు, పిల్లల సామర్థ్యాలను పరీక్షించగా ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు ఉయ్యాల బాడవ పాఠశాల విద్యార్థులు రాష్ట్రాలు, వాటి రాజధానులు వారు మాట్లాడే భాషతో,పాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల పేర్లు,జిల్లాలోని అన్ని మండలాల పేర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పేర్లు, దేశం నుండి మండల%శీ% వరకు వివిధ హోదాలో పనిచేస్తున్న వారి పేర్లను అత్యవసర సర్వీసులైన అన్ని టోల్ ఫ్రీ నెంబర్లు వాటి యొక్క ప్రాధాన్యతను అదేవిధంగా ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు మరి తాత్పర్యం జిల్లాలో కలెక్టర్ గారు ప్రవేశపెట్టిన 100 డేస్ ప్రోగ్రామ్స్ మరియు రాత అంశాలను పరిశీలించి కాంప్లెక్స్ లోనే ఒక బెస్ట్ స్కూల్ గా ప్రశంసా పత్రం తో పాటు మెమొంటో శాలువాతో ఇరువురు ఉపాధ్యాయులను పాయం ఆనందరావు (ఏ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ) బానోత్ రాములు నాయక్ (టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) వారిని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్,మండల విద్యాశాఖ అధికారి కాంప్లెక్స్ హెచ్ఎం పి.కృష్ణయ్య , మైలారం కాంప్లెస్ హెచ్ఎం రాజమౌళి గారు, లక్ష్మీదేవి పల్లి హై స్కూల్ హెచ్ఎం కొండలరావు గారు, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పిల్లలు కలిసి వారికి శనివారం బెస్ట్ స్కూల్ అవార్డు ప్రధానం చేశారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎన్లి ఎల్ ఎం బాలమేళాలో ఈవిధ అంశాలలో పిల్లల సామర్థ్యాలను పరీక్షించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 23 :** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో రేమిడిచర్ల గ్రామానికి చెందిన కొండెపాటి వెంకటేశ్వరరావు-రమణ దంపతుల వితరణతో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకుఅన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన వారు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షు రాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,మాజీ ఈవో ఏ విష్ణుమూర్తి,కే లీలాకృష్ణ, సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు



# సేవాలాల్ మహారాజ్ జాతి ప్రజలందరికీ ఆదర్శం



**ఏన్కూరు, నవభూమి, ఫిబ్రవరి 22 :** సేవాలాల్ మహారాజ్ జాతి ప్రజలందరికీ ఆదర్శమని ప్రధానోపాధ్యాయులు జి నాగరాజు అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, భోగ్ బండార్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నాగరాజు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జాతిని ఐక్యం చేసి హక్కుల కోసం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని అందరికీ ఆరాధ్యుడు అని అన్నారు.గిరిజనులకు దశ,దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతాలతో పునాదులు వేశారన్నారు. ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు.సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, పాఠశాల ఉపాధ్యాయులు డిఎస్ నాగేశ్వరరావు, బి రవి, యన్ శ్రీరామ్, కే శ్యామల, ఉష్రశ్రీ, చందర్రావు,నాగేశ్వరరావు,వెంకటరమణ, ఊకే రమేష్, సింగ్యా, కపూర్యా, గోపి తదితరులు పాల్గొన్నారు

# నేడు ఖమ్మంలో ఉదయసాహితి సమావేశం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 22:** ఉదయసాహితి, సాహిత్య వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఈనెల 23 న ఆదివారం ఖమ్మం లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురిమళ్ల సునంద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ రాష్ట్రగౌరవ అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనే ఈ సమావేశం లో ఏడాది కార్య క్రమాల సమీక్షతో పాటు నూతన కార్యవర్గాల ఎంపిక ప్రకటన ఉంటుందని సునంద తెలియజేశారు. నేటి కవిత ఆత్మీయ సమ్మేళనం... ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటికవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 23 న నిర్వహిస్తున్నట్లు ఉదయసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురిమళ్ల సునంద తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరువుతున్నారని సునంద తెలిపారు. అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులతో సత్కరించునున్నట్లు ఆమె తెలిపారు.

# 205 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం

**టేకులపల్లి ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం వీచిన గాలివాన ప్రభావానికి 205 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు తేలిందని మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ తెలిపారు. ఈ మేరకు అన్నపూర్ణ ఏఈఓ శ్రావణితో కలిసి మొక్కజొన్న పంట దెబ్బతిన్న బేతంపుడి, దాసుతండా, సింగయ్యతండా, మద్దిరాల తండా, బద్దుతండా, కుంటల్ల, చుక్కాలబోడు గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి అంచనా వేయడం జరిగిందని ఆమె తెలిపారు.



